సాహిత్యం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

13-10-2025,సోమవారం

# ఆఫ్ బడ్జెట్ పై ఖజానా పెరుగుతున్న రుణ భారం



.మార్చి 2026 నాటికి మొత్తం అప్పు రూ.6.6 నుంచి రూ.6.7 లక్షల కోట్ల వరకు చేరుతుందని అంచనా.

.ప్రతి సంవత్సరం రాష్ట్రానికి సుమారు ..49 వేల కోట్ల నుండి ..50 వేల కోట్ల ఆర్థిక లోటు

. ఇది రాష్ట్ర స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తిలో దాదాపు 35 శాతానికి సమానం.

**హైదరాబాద్, అక్టోబర్13:**తెలంగాణ రాష్ట్ర ఖజానా బడ్జెట్‌లో కనిపించని ఆఫ్ బడ్జెట్ లోన్‌లపై ఎక్కువగా ఆధారపడుతోంది. రాష్ట్రం ప్రధానంగా పవర్ యుటిలిటీస్, బోర్డులు, హౌసింగ్, డెవలప్‌మెంట్ సంస్థల ద్వారా ఈ రుణాలు తీసుకుంటోంది. ఇవి నేరుగా బడ్జెట్‌లో చూపించకపోయినా, వీటికి ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుండటంతో వీటి బాధ్యత రాష్ట్రానికే అవుతుంది. ఈ విధానంపై కాగ్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి సంస్థలు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశాయి. కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వం గ్యారంటీతో తీసుకున్న ఆఫ్ బడ్జెట్ లోన్‌లను కూడా పరిగణనలోకి తీసుకుంటే, మార్చి 2026 నాటికి రాష్ట్ర మొత్తం అప్పు రూ.6.6 నుంచి రూ.6.7లక్షల కోట్ల వరకు చేరుతుందని ఆర్థిక శాఖ అంచనా వేసింది. ఇది రాష్ట్రస్థూల రాష్ట్ర దేశీయోత్పత్తిలో దాదాపు35 శాతానికి సమానం. రుణాలపై అధిక ఆధారపడటం, ఎఫ్ఆర్‌బీఎం పరిమితి ఉల్లంఘన అధికార వర్గాల సమాచారం ప్రకారం, 2026 మార్చి వరకు రాష్ట్రం5.46 లక్షల కోట్ల రుణాలు సేకరించింది. ఇది రాష్ట్ర మొత్తం జీఎస్డీపీలో 28 శాతానికి సమానం. రాష్ట్రం రుణాలపై అధికంగా ఆధారపడుతోంది. ప్రస్తుత 202526 వార్షిక అంచనా బడ్జెట్‌లో ఎఫ్ఆర్‌బీఎం పరిమితికి లోబడి 54,009 కోట్ల రుణాలు చేయనున్నట్లు పేర్కొంది. ఈ ఆర్థిక సంవత్సరం తొలి రెండు త్రైమాసికాల్లోనే రాష్ట్రం 49,900 కోట్లు అప్పుగా తీసుకుంది. ఇది దాని వార్షిక రుణ పరిమితిలో 92శాతం కంటే ఎక్కువ. కొత్త ప్రతిపాదనతో, డిసెంబర్ చివరి నాటికి మార్కెట్ రుణాల మొత్తం ఎఫ్ఆర్‌బీఎం పరిధి దాటి 59,500 కోట్లకు చేరుకుంటాయని ఆర్థిక వర్గాలు వెల్లడించాయి. ఆదాయం, కమిటెడ్ ఖర్చుల మధ్య అసమతుల్యత ప్రతి సంవత్సరం రాష్ట్రానికి సుమారు 49 వేల కోట్ల నుండి 50 వేల కోట్ల ఆర్థిక లోటు ఉండగా, ఆదాయం, ఖర్చుల మధ్య అసమతుల్యత స్పష్టంగా కనిపిస్తోంది. ఈ 202526 ఆర్థిక సంవత్సరం తొలి ఐదు నెలల్లోనే రాష్ట్ర రెవెన్యూ ఆదాయం 63 వేల కోట్లు దాటింది. కానీ పన్నుల ద్వారా వచ్చిన రాబడుల్లో తగ్గుదల కనిపించింది. అదే సమయంలో, సంక్షేమ ఖర్చులు, వేతనాలు, పెన్షన్లు, వడ్డీలు వంటి కమిటెడ్ ఖర్చుల్లు పెరుగుతున్నాయి. 202526లో కేవలం ఐదు నెలల్లోనే 11,447 కోట్లు వడ్డీగా చెల్లించింది. పెన్షన్ ఖర్చులు, వేతనాల ఖర్చు, సబ్సిడీల ఖర్చు గణనీయంగా ఉండటంతో, ఈ మొత్తం ఖర్చులు రాష్ట్ర ఆదాయంలో 55 శాతానికి పైగా ఉంటున్నాయి. ఫలితంగా, దీర్ఘకాల అభివృద్ధికి ఉపయోగపడే మూలధన వ్యయాలకు పెద్దగానిధులు మిగలడంలేదు, దీంతో ప్రభుత్వం రుణాలపైనే ఆధారపడుతోంది

# ఈ జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు



**హైదరాబాద్, అక్టోబర్13:**తెలుగు రాష్ట్రాల్లో వాతావరణ పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో నేడు పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ అంచనా వేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. తీరప్రాంతాల్లో తేమ స్థాయి పెరగడంతో పాటు దక్షి ణ గాలుల ప్రభావం పెరగడం వల్ల వర్షాలు సంభవించే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. రైతులు, మత్స్యకారులు జాగ్రత్తలు తీసుకోవాలని, పిడుగుల సమయంలో బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. అక్టోబరు 12, 2025ఇక తెలంగాణ రాష్ట్రంలో కూడా వాతావరణ మార్పులు నమోదవుతున్నాయి. హైదరాబాదు వాతావరణ కేంద్రంఅంచనా ప్రకారం, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, యాదాద్రిభువనగిరి, వరంగల్, వనపర్తి, మరియు హైదరాబాదు జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. నగర ప్రాంతాల్లో తాత్కాలిక రోడ్డు రవాణా అంతరాయాలు, నీటి నిల్వ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ముందస్తు చర్యలు చేపడుతోంది. మరో అల్పపీడనం తెలంగాణ కి భారీ వర్ష సూచన ఈ వర్షాల ప్రభావంతో ఉష్ణోగ్రతలు కొంత మేర తగ్గే అవకాశం ఉన్నప్పటికీ, తేమ స్థాయి >>2

# డ్వాక్రా సంఘాలకు ఇక పండగే. రుణాలపై భారీగా రాయితీలు



**విజయవాడ, అక్టోబర్13:**శ్రీసత్యసాయి జిల్లాలోనే రూ.2,093 కోట్ల రుణాలు అందించడమే లక్ష్యం డ్వాక్రామహిళలను కేవలం పొదుపు సంఘాల సభ్యులు గానే పరిమితం చేయకుండా, వారిని విజయవంతమైన వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకకార్యాచరణతోముందుకెళ్తోంది. కేంద్ర ప్రభుత్వ పథకాలతో కలిసి స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు భారీ రాయితీలతోకూడిన రుణాలను అందిస్తూ వారి ఆర్థిక స్వావలంబనకు బాటలు వేస్తోంది. మహిళలకోసం పాడి ఆవులు, గేదెలు గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల కోసం పాడిఆవులు, గేదెలు, గొర్రెలు, కోళ్ల పెంపకం వంటి జీవనోపాధి యూనిట్లను నెలకొల్పేందుకు ప్రభుత్వం ప్రోత్సాహంఅందిస్తోంది. ఇందుకోసం వెలుగు, పశు సంవర్ధకశాఖ అధికారులు గ్రామాల్లో ప్రత్యేకసభలు నిర్వహించి, ఆసక్తి ఉన్నఅర్హులైన మహిళలను ఎంపికచేస్తున్నారు. పీఎంఈజీపీ, పీఎంఎఫ్ ఎంఈ, స్త్రీనిధి వంటి పథకాల ద్వారా బ్యాంకు లింకేజీతో సులభంగా రుణాలు మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేశారు. రూ.35వేలు, రూ.75వేల రాయితీలు ఈ పథకాల కింద ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు మహిళలకు అదనపు బలంగా నిలుస్తున్నాయి. ఉదాహరణకు, రూ.లక్ష విలువైన యూనిట్‌ను ఏర్పాటుచేస్తే, ప్రభుత్వం రూ.35వేలు రాయితీగా అందిస్తుంది. లబ్ధిదారులు మిగిలిన రూ.65వేలను మాత్రమే బ్యాంకు రుణంద్వారా చెల్లిస్తేసరిపోతుంది. అదేవిధంగా, రెండు పాడి పశువులు, షెడ్డు నిర్మాణంతో కూడిన రూ.2 లక్షల యూనిట్‌కు రూ.75వేల వరకు సబ్సిడీ లభిస్తుంది. కేవలం పాడిపరిశ్రమే కాకుండా బేకరీలు, పేపర్ ప్లేట్ల తయారీ వంటి చిన్న తరహా పరిశ్రమలకు రూ.2లక్షల నుంచి రూ.5 లక్షల వరకు, వ్యవసాయ యంత్ర పరికరాల కోసం రూ.10 లక్షల వరకు రుణాలు అందిస్తున్నారు. ఈ రుణాలన్నింటికీ లక్షకు రూ.35 వేలచొప్పున రాయితీ వర్తిస్తుంది. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని. ఈ కార్యక్రమం అమలుపై డీఆర్‌డీఏ పీడీ నరసయ్య మాట్లాడుతూ, లబ్ధిదారుల ఆసక్తికి అనుగుణంగా యూనిట్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లాలోవార్షిక రుణప్రణాళిక కింద24,207 సంఘాల్లోని1,77,040 మంది సభ్యులకు రూ.2,093కోట్ల రుణాలు అందించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని సూచిస్తున్నారు.

# సనాతన ధర్మాన్ని పరిరక్షించాలి



**హైదరాబాద్, అక్టోబర్13:**సనాతన ధర్మాన్ని పరిరక్షించడమే ధ్యేయంగా ప్రతి హిందువు పాటుపడాల్సిన ఆవశ్యకత ఉందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. సనాతన ధర్మం హిందుత్వం భారతదేశంలో ఉన్నన్నినాళ్ళే సెక్యులరిజానికి అవకాశం ఉంటుందని హిందూ మతం మైనారిటీలో పడితే సెక్యులరిజం అనేది ఉండదఅన్నారు. సికింద్రాబాద్ స్కందగిరి దేవాలయంలో జరుగుతున్న శ్రీ జనార్ధనఆనంద సరస్వతి స్వామి సంస్కృతి ట్రస్ట్ 25వ రజతోత్సవాలు, శ్రీ తెలంగాణ వేద విద్వాన మహాసభల వేడుకల్లో భాగంగాఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేదపాఠశాలలో 600మందికి పైగా విద్యార్థులకు నాలుగు రకాల వేద పరీక్షలు నిర్వహిస్తూ వేదాన్ని ప్రోత్సహించడం శుభపరిణామమన్నారు. సనాతన ధర్మానికి మరింత గౌరవాన్ని ఇనుమడింపజేసేలా ప్రచారాన్ని నిర్వహిస్తూ ప్రధాని మోడీ నేతృత్వంలో సనాతనధర్మ రక్షణకుకృషి చేస్తున్నట్టు వెల్లడించారు. సనాతనధర్మం, హిందూ మతం గురించి మాట్లాడితే దేశంలోనే విమర్శలు వస్తుండడం బాధాకరమన్నారు. ఇతర మతాలను కించపరచ కుండా హిందూమతం గురించి మాట్లాడేస్వేచ్ఛప్రతిఒక్కరికిఉందన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్‌చైర్మన్ తూములూరి సాయినాథశర్మ, ప్రధాన కార్యదర్శి బ్రహ్మానంద శర్మ, మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జియో భారత్ సేఫ్టీ ఫస్ట్ మొబైల్ ఫోన్ విడుదల

**న్యూఢిల్లీ, అక్టోబర్13:** ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ 2025లో రిలయన్స్ జియో మరోసారి టెక్‌ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో కంపెనీ తన కొత్త ఫీచర్ ఫోన్ "జియో భారత్ బి2-సేఫ్టీ ఫస్ట్ మొబైల్"ను ఆవిష్కరించింది. ఇది కేవలం ఒక కమ్యూనికేషన్ డివైస్ కాదు, భారతీయ కుటుంబాల భద్రతను దృష్టిలో ఉంచుకొని రూపొందించిన వినూత్న పరికరం. జియోభారత్ బి2 ఫోన్ రూపకల్పనలో రిలయన్స్ జియో భద్రతే ప్రధానం" అనే ఆలోచనను ప్రధానంగా తీసుకుంది. ఈ ఫోన్ ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధులు వంటి వర్గాల భద్రత కోసం ప్రత్యేకంగా డిజైన్ చేయబడింది. సాధారణ కాల్స్, మెసేజింగ్‌తో పాటు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సాయాన్ని అందించే స్మార్ట్ సెక్యూరిటీ ఫీచర్లతో ఇది మార్కెట్లోకి వచ్చింది. ఫోన్‌లో బటన్ అనే ప్రత్యేక ఫీచర్‌ను ప్రవేశపెట్టారు. ఈ బటన్ నొక్కగానే ఫోన్ ముందుగా సెటప్ చేసిన కాంటాక్ట్‌లకు, స్థానిక పోలీస్ కంట్రోల్ రూమ్‌కు లొకేషన్‌తో పాటు అలర్ట్ సందేశాన్ని పంపుతుంది. అదనంగా, ఈ ఫోన్‌లో ట్రాకింగ్ సిస్టమ్ ఉండటం వల్ల కుటుంబ సభ్యులు తమ ప్రియమైన వారి స్థానం ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. చెల్లింపులు కూడా >>2

# ఇందిరమ్మ ఇండ్ల పథకం నత్తనడకలో ప్రజల ఆశలు వృథా




**హైదరాబాద్, అక్టోబర్13:**ఇందిరమ్మ ఇండ్ల పథకం పై కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న నిరక్ష్యం ప్రజల్లో తీవ్ర ఆవేదనకు కారణమవుతోంది. పైలెట్ ప్రాజెక్టు పేరిట ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఇండ్ల నిర్మాణం పూర్తి చేస్తామని ప్రభుత్వం పెద్ద పెద్ద హామీలు ఇచ్చినా, ఇప్పటివరకు ఒక్క ఇల్లు కూడా పూర్తవకపోవడం విమర్శలకు దారి తీస్తోంది. రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నా, నిజానికి కేవలం పత్రాలపైనే పథకం ముందుకెళ్తోంది. లబ్ధిదారులఎంపికపూర్తయిఆరునెలలుగడుస్తున్నా, నిర్మాణంమాత్రంఇంకాప్రారంభదశలోనేనిలిచిపోయింది. ప్రభుత్వం ప్రకటించిన రూ.లక్ష ఆర్థిక సాయం కూడా ఇప్పటివరకు చాలామందికి అందలేదు. బేస్‌మెంట్ వరకు నిర్మాణం పూర్తి చేసినప్పుడే సాయం అందిస్తామన్న నిబంధన వల్ల లబ్ధిదారులు పెద్ద ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొందరు తమ పాత ఇళ్లు కూల్చి కొత్త ఇళ్ల కోసం వేచి ఉన్నా, సాయం అందక అవస్థలు పడుతున్నారు. జిల్లాలో పరిస్థితి ఇలా ఉంది:వికారాబాద్ జిల్లాకు మంజూరైన ఇళ్లు-11,785 మార్కింగ్ పూర్తి అయినవి-5,708, పునాది వరకు పూర్తయినవి-628, ఆర్థిక సాయం పొందిన వారు-573 మంది మాత్రమే, గోడల వరకు పూర్తయినవి-69 ఇళ్లు, స్లాబ్ వరకు పూర్తయినవి-25ఇళ్లు 53మందికి రూ.2లక్షలు, 20 మందికి రూ.4 లక్షల వరకు సాయం అందజేశారు. ప్రజల అసంతృప్తి పెరుగుతోంది: ప్రభుత్వం అరకొర సాయం, ఆలస్యం, కాగితపనుల్లో ఇరుక్కుపోయిన పథకం వల్ల లబ్ధిదారులు నిరాశలో ఉన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, రేషన్ కార్డుల >>2

# అభివృద్ధికి చిహ్నంగా ముందుకెళ్తేన్న రియల్ ఎస్టేట్



**హైదరాబాద్, అక్టోబర్13:**రాష్ట్రంలో అభివృద్ధికి చిహ్నంగా రియల్ ఎస్టేట్ ముందుకువెళ్తాందని, కేంద్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనను చాలా కీలకంగా ముందుకు తీసుకెళ్తాందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. తెలంగాణలో రోడ్ల అభివృద్ధికి రూ.లక్ష 80వేలకోట్ల చేస్తున్నామన్నారు. మన దేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన ఉండాలని ప్రధాని నరేంద్రమోడీ కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఆదివారం నేషనల్ రియల్ ఎస్టేట్ మెంట్ కౌన్సిల్ (నారెడ్కో) తెలంగాణశాఖ ఆధ్వర్యంలో హైటెక్స్‌లో నిర్వహిస్తున్న 15వ నారెడ్కో తెలంగాణ ప్రాపర్టీ షో ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 2047 లక్ష్యంగా పెట్టుకుని అభివృద్ధి చెందిన దేశాల వరుసలో మన దేశం ఉండాలని పేర్కొన్నారు. దేశంలో ప్రతి శాఖకు మౌలిక సదుపాయాల కల్పనకు బడ్జెట్లో అత్యధిక కల్పన చేస్తున్నామ న్నారు. ప్రపంచంలో 4వ ఆర్థిక ఎకనామిగా అభివృద్ధి చెందుతున్నామని, ప్రధాని నరేంద్ర మోడీ సంస్కరణలు లేకుండా అభివృద్ధి పనులు చేయమని పేర్కొంటున్నారని తెలిపారు. 331 లక్షల కోట్లకు మన దేశ జిడిపి పెరిగిందని, 20 మంది ప్రజలు దారిద్ర్య రేఖ నుంచి బయటకు వచ్చారని తెలిపారు. అవినీతి లేని పాలన మోడీ అందిస్తున్నారని, గతంలో ఎన్నడూ లేని విధంగా ధరలు తగ్గించారని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ సెక్టార్లో రెరా యాక్ట్ మైల్ >>2

# కరూర్ తొక్కిసలాట ఘటన పై సీబీఐ విచారణకు సుప్రీం ఆదేశాలు




**చెన్నై, అక్టోబర్13:**తమిళనాడులోని కరూర్ జిల్లాలో జరిగిన తొక్కిసలాట ఘటనపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసు విచారణ బాధ్యతలను సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(సీబీఐ)కిఅప్పగిస్తూ కీలక ఆదేశాలు జారీచేసింది. అంతే కాకుండా, సీబీఐ దర్యాప్తును పర్యవేక్షించేందుకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్‌అజయ్ రస్తోగి నేతృత్వంలో ఒకకమిటీని కూడా నియమించింది. జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్‌ఎన్వీ అంజారియాలతో కూడిన ధర్మాసనం ఈమేరకు ఉత్తర్వులు ఇచ్చింది. ప్రముఖ నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం(టీవీకే) పార్టీతో పాటు, బీజేపీ తమిళనాడు నేతలు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ >>2

# నేడు జూబ్లీహిల్స్ ఎన్నికల నోటిఫికేషన్

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికకు సంబంధించి నేడు(సోమవారం) గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. అనంతరం వెంటనే నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని జూబ్లీహిల్స్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి. సాయిరాం తెలిపారు. ఫారం 2బీ (నామినేషన్), ఫారం26(అఫిడవిట్- అన్నికాలమ్స్ తప్పనిసరి, నోటరైజ్ చేయాలి)లతో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం3 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయాలని ఆయన తెలిపారు. ఈ నెల 21 వరకు నామినేషన్లను స్వీకరిస్తామని, పబ్లిక్ హాలిడేలు, రెండో, నాలుగో శనివారాలు మినహాయించి నామినేషన్లు దాఖలు చేయవచ్చని చెప్పారు. నామినేషన్ నిబంధనలు, >>2

## ఈ జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు

>> పెరగడం వల్లకొద్దిరోజులు ఆర్ద్రవాతావరణం కొనసాగవచ్చని వాతావరణ శాఖ తెలిపింది. వ్యవసాయ రంగంలో ఇది అనుకూలంగా మారవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా కరవు పరిస్థితులు ఎదుర్కొంటున్న రాయలసీమ, ఉత్తర తెలంగాణ ప్రాంతాలకు ఈ వర్షాలు కొంత ఊరట ఇవ్వనున్నాయి. వర్షాలు కొద్దిరోజులు కొనసాగేఅవకాశం ఉన్నందున, అధికారులు జిల్లాస్థాయిలో మానిటరింగ్ బృందాలను సిద్ధంగాఉంచి, ప్రజలభద్రతకు అవసరమైనచర్యలు తీసుకుంటున్నారు.

## అభివృద్ధికి చిహ్నంగా ముందుకెళ్తేన్న రియల్ ఎస్టేట్

>> స్తోన్గా ఉపకరిస్తుందని, జీఎస్టి స్లాబ్ తగ్గడంతో రియల్ ఎస్టేట్కు బాగా లాభం జరిగిందని పేర్కొన్నారు. 202425లో రియల్ ఎస్టేట్, వృత్తిపరమైన సేవల రంగం 15.4 శాతం వృద్ధి రేటును నమోదు చేసింది. 11.97 శాతం వృద్ధి రేటుతో నిర్మాణ రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ. 80వేల కోట్లకు పైగా సమకూర్చింది. స్టేట్ సర్వీసెస్ జీఎస్ డీపీలో ఈ రెండు రంగాల వాటానే 24.9 శాతంగా ఉంది అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాల పరిధిలో 2024 సెప్టెంబర్ లో రూ. 2820 కోట్ల విలువైన 4903 ఇళ్ల రిజిస్ట్రేషన్ జరిగింది. ఈ ఏడాది సెప్టెంబర్ లో రూ. 4804 కోట్ల విలువైన 6612 ఇళ్ల రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయి. ఇది 35 శాతం అధికం. విలువలో వార్షిక వృద్ధి 70 శాతంగా నమోదయ్యింది. ఇవి కేవలం గణాంకాలు కాదు, రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుదేలయ్యిందంటూ మాపై దుష్ప్రచారం చేస్తున్న వారికి ధీటైన సమాధానాలు అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సెప్టెంబర్ లో రూ. కోటి పైన విలువైన ఆస్తుల రిజిస్ట్రేషన్లలో 151 శాతం పెరుగుదల ఉంది. మొత్తం విక్రయాల్లో విలువ పరంగా వీటి వాటానే 53 శాతం అని చెప్పారు. భారత్లో వ్యవసాయం తర్వాత ఎక్కువ మంది రియల్ ఎస్టేట్ రంగంలోనే ఉపాధి పొందుతున్నారు. అయితే.. అభివృద్ధి చెందిన దేశాల జీడీపీలో స్థిరాస్తి రంగ వాటా సగటున 10 శాతం 15 శాతం కాగా.. చైనాలో అత్యధికంగా 23 శాతం నుంచి 25 శాతం వరకుంది. మన దేశంలో ఇది 6 శాతం నుంచి 8 శాతమే. ఇది మరింత పెరగాల్సిన అవసరముంద్ది అని అభిప్రాయపడ్డారు. ఎలివేటెడ్ కారిడార్లు, మెట్రో ఫేజ్ 2, భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ సుందరీకరణ, రీజినల్ రింగ్ రోడ్డు తదితర ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులతో తెలంగాణ రూపురేఖలు మారిపోనున్నాయి. డిసెంబర్ నాటికి ఫ్యూచర్ సిటీలో జోనలైజేషన్ ప్రక్రియను పట్టలెక్కించాలనే పట్టుదలతో ఉన్నాం. అక్కడే 200 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయనున్న ఏఐ సిటీకి రెండు, మూడు నెలల్లోనే భూమి పూజ చేయబోతున్నాం అని వివరించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న రియల్ ఎస్టేట్ రంగానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## సీబీఐ విచారణకు సుప్రీం ఆదేశాలు

>>జరిపిన న్యాయస్థానం ఈ నిర్ణయం ప్రకటించింది. అక్టోబర్ 10న ఈ పిటిషన్లపై వాదనలు ముగియగా, ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. తమిళనాడు పోలీసుల ఆధ్వర్యంలో జరిగే దర్యాప్తు నిష్పక్షపాతంగా సాగే అవకాశం లేదని టీవీకే పార్టీ తన పిటిషన్‌లో తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కేవలం రాష్ట్ర పోలీసు అధికారులతోనే హైకోర్టు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ఏర్పాటు చేయడాన్ని పిటిషన్‌లో తప్పుబట్టింది. ఏదైనా కుట్ర కోణం ఉండే అవకాశం ఉందని ఈ దుర్ఘటన వెనుక ఏదైనా కుట్ర కోణం ఉండే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేసింది. ఘటన అనంతరం విజయ్, ఆయన పార్టీ నేతలు పశ్చాత్తాపం చూపలేదని హైకోర్టు చేసిన తీవ్ర వ్యాఖ్యలను కూడా టీవీకే తన పిటిషన్‌లో ప్రస్తావించింది. కాగా, సెప్టెంబర్ 27న జరిగిన ఈ సభకు 10,000 మంది వస్తారని అంచనా వేయగా, ఊహించిన దానికంటే మూడు రెట్లు అధికంగా దాదాపు 27,000 మంది హాజరయ్యారని పోలీసులు గతంలో తెలిపారు. నటుడు విజయ్ సభా ప్రాంగణానికి ఏడు గంటలు ఆలస్యంగా చేరుకోవడమే ఈ విషాదానికి ఒక కారణమని వారు పేర్కొన్నారు. ఇప్పుడు సుప్రీంకోర్టు ఆదేశాలతో ఈ కేసు దర్యాప్తు పూర్తిగా సీబీఐ చేతికి వెళ్ళింది.

## జియో భారత్ సేఫ్టీ ఫస్ట్ మొబైల్ ఫోన్ విడుదల

>> అందుబాటులోజియో భారత్ (2 ను రూ. 799 నుండి కొనుగోలు చేయవచ్చు. జియో పెవిలియన్ ప్రతినిధి మాట్లాడుతూ. ఈ ఫోన్‌ను రూ. 100కు బుక్ చేసుకోవచ్చని చెప్పారు. ఈ ఫోన్ అనేక మోడళ్లలో లభిస్తుంది. గరిష్టధరరూ. 1799. ఇదిజియోస్టోర్‌లు, ప్రముఖమొబైల్అవుట్‌లెట్‌లు, జియోమార్ట్, అమెజాన్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్‌లలో అందుబాటులో ఉంటుంది. జియో భారత్ అనేది కీప్యాడ్ ఫోన్. దీనికి 2.4 అంగుళాల డిస్‌ప్లే, 2,000 బ్యాటరీ ఉంది. మీరు ఈ ఫోన్‌లో జియో టీవీ ద్వారా 455 కి పైగా లైవ్ ఛానెల్‌లను చూడవచ్చు. జియోపే ద్వారా చెల్లింపులు కూడా అందుబాటులో ఉన్నాయి. ఈ ఫోన్ రీఛార్జ్‌లు కూడా చాలా సరసమైనవి. రూ. 123 కి, మీరు 28 రోజుల పాటు అపరిమిత కాల్స్, 14డేటాను పొందుతారు. జియో భారత్ బి2 లో అతిపెద్ద హైలైట్ దాని సేఫ్టీ షీల్డ్ ఫీచర్. ఫోన్ బ్యాటరీ శాతాన్ని తనిఖీ చేయడానికి మీరు ఈ ఫోన్‌ను మీ కుమార్తె లేదామీ తల్లిదండ్రుల కోసం కొనుగోలు చేస్తున్నారని ఊహించుకోండి. వారికి ఫోన్ ఇచ్చిన తర్వాత మీరు జియో భారత్ బి2ని మీ స్మార్ట్‌ఫోన్‌కు కనెక్ట్ చేయవచ్చు. దీన్ని చేయడానికి మీరు మీ స్మార్ట్‌ఫోన్‌లో జియో యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ఈ యాప్ మీ స్మార్ట్‌ఫోన్‌తో జియో భారత్ బి2ని జత చేయడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. జియో భారత్ బి2 ఫోన్ మీ స్మార్ట్‌ఫోన్‌కు కనెక్ట్ అయిన తర్వాత జియో భారత్ ఫోన్ యూజర్ లొకేషన్‌ను ట్రాక్ చేయడానికి, వారి ఫోన్ బ్యాటరీ శాతాన్ని తనిఖీ చేయడానికి, వారి ఫోన్ నెట్‌వర్క్ ఏరియాలో ఉందో లేదో చూడటానికి ఇది మిమ్మల్ని అనుమతిస్తుంది. అంతేకాకుండా మీరు ఆ ఫోన్‌లోని ఏదైనా నంబర్‌ను రిమోట్‌గా బ్లాక్ చేయవచ్చు. వృద్ధులపై మోసాలను నిరోధించడంలో జియో భారత్ ఫోన్ సహాయపడుతుందని జియో పేర్కొంది.

## నేడు జూబ్లీహిల్స్ ఎన్నికల నోటిఫికేషన్

>>ప్రతిపాదకులుఅభ్యర్థి కనీస వయసు 25 ఏళ్లు ఉండాలని, ప్రతిపాదకులు తప్పనిసరిగా ఉండాలని రిటర్నింగ్ అధికారి స్పష్టం చేశారు. గుర్తింపు పొందిన పార్టీ అభ్యర్థులకు నియోజకవర్గ ఓటరుగా ఉన్న ఒక్కరు ప్రతిపాదకుడిగా ఉండాలి. అయితే, స్వతంత్ర లేదా గుర్తింపు లేని పార్టీ అభ్యర్థులకు నియోజకవర్గంలోని ఓటర్లుగా ఉన్న పది మంది ప్రతిపాదకులు అవసరం. ఇతర నియోజకవర్గ అభ్యర్థులు సంబంధిత ఈఆర్ నుంచి ఓటర్ల వివరాలు సమర్పించాలని ఆయన సూచించారు. డిజిటల్ నామినేషన్, పరిమితులుఎన్కోర్ పోర్టల్ ద్వారా డిజిటల్ నామినేషన్ దాఖలు చేయవచ్చని తెలిపారు. ఇందుకోసం ఎన్కోర్ వెబ్‌సైట్ ద్వారా నామినేషన్ ఫారం ఆన్‌లైన్‌లో సమర్పించి, క్యూఆర్ కోడ్‌తో కూడిన ప్రింటెడ్ హార్డ్‌కాపీని తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. ఆన్‌లైన్ డిపాజిట్ బ్యాంక్/ట్రెజరీలో క్రెడిట్ అయి ఉండాలని లేదా మాన్యువల్‌గా డిపాజిట్ చేయాలని అన్నారు. నామినేషన్ దాఖలు చేసేటప్పుడు అయిదుగురు వ్యక్తులకు మాత్రమే ప్రవేశం ఉంటుందని, ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయానికి 100 మీటర్ల పరిధిలో గరిష్టంగా మూడు వాహనాలకే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల పథకం నత్తనడకలో ప్రజల ఆశలు వృథా

>> విషయంలోనూ విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇందిరమ్మ ఇండ్ల పథకంలోనూ పేదల కలలపై నీళ్లు పోసిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు "అర్హులందరికీ సాయం అందుతుంది"అంటూ ప్రచారం చేస్తున్నా, వాస్తవానికి కొద్దిమందికే సహాయం అందింది. మిగతావారు మాత్రం ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తూ కష్టాల్లో ఉన్నారు.

## యాదాద్రి లో భారీ వర్షంతో.. 6 వేల కోళ్లు మృతి



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలో సోమవారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. ఈ అకాల వర్షం కారణంగా స్థానికులకు భారీ ఆస్తి, పంట నష్టం జరిగింది. చౌటుప్పల్ మండలంలోని పెద్దకొండూరు గ్రామ పంచాయతీ పరిధిలోని నక్కలగూడెం గ్రామంలో పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. ఇక్కడ ఉన్న కోళ్లఫారంలోకి భారీగా వర్షపు నీరు ఒక్కసారిగా చేరింది. దీంతో ఫారంలో ఉన్న సుమారు 6 వేల కోళ్లు నీట మునిగి మృతిచెందాయి. ఈ ఘటనతో లక్షలాది రూపాయల నష్టం వాటిల్లిందని కోళ్లఫారం యజమాని యాదిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కోళ్లఫారానికి నష్టం వాటిల్లడంతో పాటు, మండల వ్యాప్తంగా విస్తారంగా సాగు చేసిన వరి, పత్తి పంటలు పెద్ద ఎత్తున నీట మునిగిపోయాయి. చేతికొచ్చే సమయంలో పంటలు నీటిలో మునిగిపోవడంతో రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూశారు. ఉధృతమైన వర్షానికి పొలాల్లో నీరు నిలిచిపోవడంతో పంటలు దెబ్బతిన్నాయి. పంట నష్టంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులు తక్షణమే ప్రభుత్వం తమను ఆదుకోవాలని, నష్టపరిహారం చెల్లించి ఉపశమనం కలిగించాలని కోరుతున్నారు. పంట నష్టంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులు తక్షణమే ప్రభుత్వం తమను ఆదుకోవాలని, నష్టపరిహారం చెల్లించి ఉపశమనం కలిగించాలని కోరుతున్నారు.

## ఉప ఎన్నిక.. నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ




**విజయవాడ, అక్టోబర్11:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో రాజకీయ వేడి మొదలైంది. ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయడంతో ప్రధాన పార్టీలు అస్త్రసిద్ధం చేసుకుంటున్నాయి. నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కావడంతో ఎన్నికల హడావుడి అధికారికంగా మొదలైంది. ఎన్నికల షెడ్యూల్ వివరాలుఎన్నికల షెడ్యూల్ ప్రకారం, అక్టోబర్13 నుంచి21వ తేదీ వరకు అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయవచ్చు. అక్టోబర్ 22న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 24వ తేదీ చివరి గడువు. నవంబర్ 11నపోలింగ్ నిర్వహించి, నవంబర్ 14నఓట్ల లెక్కింపు చేపడతారు. నవంబర్ 16 నాటికి ఎన్నికల ప్రక్రియ మొత్తం ముగుస్తుందని అధికారులు తెలిపారు. షేక్‌పేట ఎమ్మార్వో కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అభ్యర్థులు, సాంకేతిక ఏర్పాట్లు అభ్యర్థుల సౌలభ్యం కోసం సువిధ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో నామినేషన్ పత్రాలను నింపే అవకాశం కల్పించారు. అయితే, ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసినప్పటికీ, అభ్యర్థి తప్పనిసరిగా రిటర్నింగ్ అధికారి ముందు స్వయంగా హాజరై సంతకం చేసి, ప్రమాణం చేయాల్సి ఉంటుంది. ప్రధాన అభ్యర్థులు:బీఆర్ఎస్ తరఫున దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతా గోపీనాథ్ బరిలో నిలవగా, కాంగ్రెస్ పార్టీ నుంచి నవీన్ యాదవ్ పోటీ చేయనున్నారు. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తమ అభ్యర్థిని ఒకటి రెండు రోజుల్లో ప్రకటించే అవకాశం ఉంది. దీంతో జూబ్లీహిల్స్‌లో త్రిముఖ పోటీ తప్పదని విశ్లేషకులు భావిస్తున్నారు.


## కల్తీ మద్యం స్కామ్ పై సిబిఐ విచారణ జరపాలి

**హైదరాబాద్, అక్టోబర్13:** అన్నమయ్య జిల్లా ములకలచెరువు మండలంలో బయటపడిన కల్తీ మద్యం స్కామ్ను సిబిఐతో విచారణ చేయించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పర్యాటక శాఖ మాజీ మంత్రి ఆర్.కె. రోజాడిమాండ్‌చేశారు. ఈవ్యవహారంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు, ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనాలను విచారించాలన్నారు. ఎక్సైజ్శాఖ మంత్రి కొల్లు రవీంద్రను మంత్రి పదవి నుంచి సస్పెండ్ చేయాలన్నారు. ఆదివా రం చిత్తూరు జిల్లా నగరి పట్టణంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కల్తీ మద్యం స్కామ్ సిఎం చంద్రబాబుకు, షాడో సిఎంగా వ్యవహ రిస్తున్న లోకేష్కు తెలీకుండా జరగదన్నారు. కల్తీ మద్యం స్కామ్కు పాల్పడింది వైకాపాకు చెందిన వారని ఆరోపిస్తున్న నేపథ్యంలో గత 16 నెలలుగా కల్తీ మద్యం తయారుచేస్తుంటే కూటమి ప్రభుత్వం నిద్రపోతోందా అని ప్రశ్నించారు. స్వయంగా ఎక్సైజ్ శాఖాధికారులే పత్రికా సమావేశంలో కూటమి ప్రభుత్వ హయాంలోనే కల్తీ మద్యం తయారీ ప్రారంభమైందని చెప్పిన విషయాన్ని మంత్రి కొల్లు రవీంద్రకు తెలీదా అని నిలదీశారు. టిడిపి నుంచి తంబళ్లపల్లి ఎమ్మెల్యేగాపోటీ చేసిన జయచంద్రారెడ్డిని వైకాపా కోవర్ట్ అని ఆరోపించి సస్పెండ్ చేసి చేతులు దులుపుకో వాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ స్కామ్లో నిందితుడిగా వున్న జనార్ధనరావు వైకాపాకు చెందిన వ్యక్తిగా ప్రచారం చేస్తున్నారన్నారు. తప్పుడు పనులు చేసి దొరికిపోతే వైకాపా అని చెప్పడం, దొరక్క పోతే టిడిపిలోనే కొనసాగుతున్న వారి నుంచి ముడుపులు తీసుకుంటున్నారని తెలిపారు. సురేంద్రనాయుడు-చంద్రబాబు సంబంధం పై ఆరోపణలు ఈ స్కామ్కు మూలకారకుడైన సురేంద్రనాయుడుకు చంద్రబాబుకు సంబంధం వుందన్నారు. 2014 నుంచి 19 సంవత్సరాల మధ్య హత్య కేసులో 2006లో జీవిత కాల శిక్ష పడి జైలులో వున్న సురేంద్రనాయుడుకు అప్పట్లో ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబునాయుడు క్షమాభిక్ష పెట్టి జైలు నుంచి విడుదల చేశారని తెలిపారు. ప్రస్తుత కల్తీ మద్యం




స్కామ్ లో సురేంద్రనాయుడు పాత్ర స్పష్టంగా వున్నట్టు ఆధారాలు వున్నాయని తెలిపారు. చంద్రబాబు నేరస్తులకు ఆశ్రయమిచ్చి వారిని స్కామ్లకు ఇన్చార్జ్ పెట్టగా వచ్చే కలెక్షన్ డబ్బు విజయవాడలో కరకట్ట ఇంటికి చేరుతోందా లేదా హైదరాబాద్ కు చేరుతోందో సిబిఐ తేల్చాలని డిమాండ్ చేశారు. ఈ కల్తీ మద్యం స్కామ్పై రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేస్తే ఒరిగేదేమీ వుండదన్నారు. గతంలో నారాయణ కాలేజీల్లో జరిగిన మరణాలు, గోదావరి పుష్క రాలు, ఇటీవల తిరుపతి తొక్కిసలాట ప్రమాదలపై వేసిన కమిటీలు చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్టే నివేదికగా ఇచ్చాయని తెలిపారు. కల్తీ మద్యం వల్ల రాష్ట్రంలో నేరాలు, రోడ్డు ప్రమాదాలు పెరిగిపోయాయని తెలిపారు. చంద్రబాబుఅధికారంలోకి వచ్చిన గత ఏడాదిలో గంజాయి, అక్రమ మద్యం కేసులు 21 శాతం వరకూ పెరిగాయని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయన్నారు. మహిళలపై అత్యాచారాలు, గృహ హింస వంటి నేరాలు 10 శాతం పెరిగాయన్నారు. కల్తీ మద్యం వల్ల ఎంతో మంది మహిళల తాళిబొట్లు తెగిపోయాయని, ఇది చిన్నపాటి నేరం కాదని, అందువల్ల దీనిపై సిబిఐ తో విచారణ చేయించి దోషులు ఎంత పెద్దవారైనా వారిని శిక్షించాలని ప్రధాన మంత్రి నరేంద్రమోడిని కోరారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడుల్లో నిజం లేదు



బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ ఓ ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌కు ఉన్న ప్రత్యేకతలలో ఫేక్ వార్తలు కూడా ఒకటంటూ తీవ్రంగా విమర్శలు చేశారు. గతేడాది బంగ్లాదేశ్‌లో అధికార ప్రభుత్వం నుంచి ప్రజలు తిరుగాబుటు చేశారు. దీనివల్ల అప్పటి ప్రధాని షేక్ హసీనా పదవి నుంచి వైదొలిగారు. ఆ సమయంలో జరిగిన అల్లర్లలో హిందువులపై దాడులు జరిగినట్లు పెద్దఎత్తున ప్రచారం నడిచిందని" జర్నలిస్టు ప్రశ్నించారు. తప్పుడు వార్తలంటూ కొట్టిపారేసిన యూనస్ దీనిపై స్పందించిన మహమ్మద్ యూన్ అవన్నీ తప్పుడు వార్తలంటూ కొట్టిపారేశారు. కొన్ని ప్రాంతాల్లో భూ వివాదాలు జరిగితే దాన్ని మత ఘర్షణలుగా కొందరు ప్రచారాలు చేశారని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలాఉండగా భారత్‌పై ప్రస్తుతం అమెరికా 50 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. బంగ్లాదేశ్‌పై 35 శాతం టారిఫ్ విధించగా ఇరుదేశాల మధ్య సంప్రదింపుల జరిగిన అనంతరం 20 శాతం తగ్గింది. ఈ అంశంపై కూడా యూనస్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా టారిఫ్‌లు బంగ్లాదేశ్ కన్నా భారత్‌లో అధికంగా ఉన్నాయన్నారు. భారత్‌లో ఉన్న పరిశ్రమలు త్వరలోనే తమదేశాన్ని బంగ్లాదేశ్‌కు వస్తాయని చెప్పారు.

## ఇకపై కొత్త హెచ్1బీ ఉద్యోగులను తీసుకోము: టీసీఎస్




**వాషింగ్టన్, అక్టోబర్13:** అమెరికాలో వీసా మీద ఉద్యోగులను ఎక్కువగా నియమించుకునే కంపెనీ ఏదంటే అది టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్. కానీ ఇప్పుడు ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై అమెరికాలో కొత్త వీసా హోల్డర్లను నియమించబోమని కంపెనీ దినివీ కే. కృతివాసన్ స్పష్టంగా తెలిపారు. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆయన, "ఇప్పటికే అమెరికాలో మా వద్ద మీద చాలామంది ఉన్నారు. కాబట్టి ప్రస్తుతం కొత్త నియామకాల గురించి ఎలాంటి ప్లాన్ లేదు. బదులుగా స్థానిక మానవ వనరులను పెంపొందించడం పైనే దృష్టి పెడుతున్నాం,"అని చెప్పారు. అమెరికాలో వీసా హైరింగ్స్‌లో టీసీఎస్ టాప్అమెరికాలో వీసా హైరింగ్స్‌లో నిజంగా టాప్‌లో ఉంది. 2009 నుంచి 2025 వరకు మొత్తం 98,259 మంది"వీసా హోల్డర్లను కంపెనీ హైర్ చేసింది. 2025లోనే ఒక్క ఏడాదిలో 5,505 మందిని తీసుకుని, మైక్రోసాఫ్ట్, మెటా, ఆపిల్, గూగుల్ వంటి టెక్ దిగ్గజాలను కూడా వెనక్కి నెట్టేసింది. కృతివాసన్ మాట్లాడుతూ, మా అసలు ప్లాన్ ఏంటంటే ఉద్యోగులను మీద పంపి, కొంతకాలం తర్వాత వారిని తిరిగి తీసుకురావడం లేదా స్థానికులతో రోటేట్ చేయడం. ఎవరి వీసా రిన్యూ చేయాలి, ఎవరిని తిరిగి తీసుకురావాలి అన్నది అవసరాన్ని బట్టి నిర్ణయిస్తాం," అన్నారు. అతను మరో ముఖ్యమైన విషయం కూడా చెప్పారు. లాటిన్ అమెరికా, మిడిల్ ఈస్ట్, ఆసియాపసిఫిక్ ప్రాంతాల్లో ఇప్పటికే ఎక్కువగా స్థానిక ఉద్యోగులతోనే పని చేస్తోందని. ఇతర కంపెనీలు కూడా నియామకాలను తగ్గించే అవకాశం ప్రస్తుతం ప్రాజెక్టులు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, కేవలం టెక్నికల్ స్కిల్స్ కాకుండా, క్లయింట్లతో దగ్గరగా కలిసి పనిచేసే సామర్థం ఉన్న స్థానిక సిబ్బంది అవసరం పెరిగిందని తెలిపారు. "మేము అమెరికా, యూరప్ ప్రాంతాల్లో స్థానిక వర్క్‌ఫోర్స్‌ను మరింతగా విస్తరించడానికి ప్రయత్నిస్తున్నాం,"అని కృతివాసన్ చెప్పారు. ఇండస్ట్రీలో చాలామంది నిపుణులు చెబుతున్నదాని ప్రకారం, గిదిళీ ఈ నిర్ణయం తీసుకున్న తర్వాత, ఇతర పెద్ద కంపెనీలు కూడా బీ1తీ నియామకాలను తగ్గించే దిశగా వెళ్లే అవకాశం ఉంది. ఇవన్నీ భారతదేశంలో బ్రాంచ్‌లు కలిగిన కంపెనీలు కాబట్టి, అమెరికాలో ఎవరు అవసరం అయితే కొత్త వీసా కోసం 1,00,000 ఖర్చు చేయడం కంటే, వీసా" ద్వారా తమ సిబ్బందినే అక్కడికి పంపే అవకాశం ఎక్కువ, అన్నారు. వాస్తవం తెలుసుకుంటే షాక్ వీసా, డ్రీమ్ ఉద్యోగం అని భావించే ఇండియన్లకు.. అక్కడ జరుగుతున్న వాస్తవం తెలుసుకుంటే షాక్ అవ్వాల్సిందే ఈ నిర్ణయం మొదటగా, అమెరికాలో పని చేయాలనుకునే భారతీయ ఐటీ ప్రొఫెషనల్స్‌కి ఒక పెద్ద మార్పు. ఇప్పటివరకు చాలా మంది వీసా ద్వారా అమెరికాలో ఉద్యోగాలు పొందుతున్నారు. కానీ కొత్తగా హైరింగ్ ఆపేసిన తర్వాత, ఆ అవకాశాలు గణనీయంగా తగ్గవచ్చు. అదే సమయంలో, అమెరికాలో ఉన్న లోకల్ టాలెంట్‌కి కొత్త అవకాశాలు పెరుగుతాయి. ఈ నిర్ణయం ఇతర భారతీయ ఐటీ కంపెనీలైన ఇన్ఫోసిస్, విప్రో, హెచ్సీఎల్ వంటి సంస్థలకు కూడా ఒక సూచికగా మారే అవకాశం ఉంది. అదనంగా, వీసా డిమాండ్ పెరగడంవల్ల కంపెనీలఆన్ సైట్‌వర్క్‌మోడల్‌కూడామారుతుంది. ఉద్యోగులను దీర్ఘకాలం అమెరికాకు పంపించడం కంటే, తాత్కాలికంగా లేదా షార్ట్ టర్మ్ రొటేషన్స్ రూపంలో పంపే విధానం పెరగవచ్చు.

## లాలూ కుటుంబం పై విచారణకు ఆదేశం

**న్యూఢిల్లీ, అక్టోబర్13:** రైల్వే శాఖలో భారీకలకలం రేపిన ఐఆర్‌సీటీసీ కుంభకోణం కేసులోరాష్ట్రీయ జనతాదళ్(ఆర్జేడీ) అధ్యక్షుడు లాలు ప్రసాద్ యాదవ్ కుటుంబానికి పెద్ద షాక్ తగిలింది. ఈ కేసులో ఆయనతోపాటు భార్య రబ్రీ దేవి, కుమారుడు తేజస్వియాదవ్‌ల పై ఢిల్లీలోని రౌస్‌అవెన్యూకోర్ట్‌అభియోగాలను నమోదు చేసింది. దీని ద్వారా వారిపై విచారణ ప్రారంభం కావడానికి మార్గంసుగమమైంది. ప్రత్యేక న్యాయమూర్తి విశాల్‌గోగ్నే, కేసు నేపథ్యం:సీబీఐ తెలిపిన మేరకు, లాలు ప్రసాద్ యాదవ్ 2004-2009 మధ్య కేంద్ర రైల్వే మంత్రిగాఉన్నప్పుడు ఈకుంభకోణం జరిగిందనిఆరోపిస్తున్నారు. ఐఆర్‌సీటీసీకి చెందిన రాంచీ, పూరీ హోటళ్లను సుజాత హోటల్స్ అనే ప్రైవేట్ సంస్థకు అప్పగించడం నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని ప్రధాన ఆరోపణ. ఈ కాంట్రాక్టుల బదులుగా, లాలు కుటుంబానికి చెందిన ఒక కంపెనీకికోట్ల రూపాయల విలువైన భూమిని చాలా తక్కువ ధరకు బదిలీ చేశారని సీబీఐ పేర్కొంది. కానీ యాదవ్‌కుటుంబం ఈఆరోపణలను మొదటినుంచి ఖండిస్తోంది. వారుచెబుతున్నారంటే, ఈకేసు రాజకీయ ప్రేరణతో మాత్రమేరూపొందించబడిందని, ఎలాంటి న్యాయపరమైన ఆధారాలు లేవని. ఈ కేసులో లాలూ కుటుంబం తోపాటు కేంద్ర మాజీ మంత్రి ప్రేమ్ చంద్ గుప్తా భార్య సరళా




గుప్తా, సుజాతహోటల్స్ డైరెక్టర్లు విజయ్ కొచ్చర్, వినయ్ కొచ్చర్ తదితరులు కూడా నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో నిందితులపై అవినీతి, క్రిమినల్ కుట్ర, మోసం వంటి వివిధ తీవ్ర ఆరోపణలను ధృవీకరించారు. లాలు ప్రసాద్ యాదవ్‌పై అవినీతి, కుట్ర, మోసంవంటిఅభియోగాలునమోదయినప్పుడు, రబ్రీ దేవి, తేజస్వి యాదవ్‌లపై కుట్ర మరియు మోసం వంటి ఆరోపణలు నమోదయ్యాయి. న్యాయమూర్తిఅభియోగాలనుప్రకటించినతర్వాత, నిందితుల ందరూ తాము నిర్దోషులని కోర్టుకు తెలిపారు. అలాగే, తమపై మోపిన ఆరోపణలను అంగీకరించకపోతూ, విచారణకు ఎదుర్కోవాలనిస్పష్టంచేశారు.

## రూ.6 వేలకే 5జీ స్మార్ట్‌ఫోన్.. ఆఫర్ల ధమాకా




**న్యూఢిల్లీ, అక్టోబర్13:** దీపావళి పండుగ సందర్భంగా అమెజాన్ ఫెస్టివల్ సేల్‌లో స్మార్ట్‌ఫోన్ కొనుగోళ్లకు అద్భుతమైన అవకాశం ఏర్పడింది. ఈ సేల్ ప్రత్యేకంగా 5జీ స్మార్ట్‌ఫోన్‌లపై బెస్ట్‌డీల్స్ అందిస్తోంది. తక్కువ బడ్జెట్‌లోనూ ఆధునిక ఫీచర్లతో కూడిన స్మార్ట్‌ఫోన్ కావాలనుకునే వారికి ఈ దీపావళి ఆఫర్‌ని స్సందేహంగా ఉపయోగపడుతుంది. ప్రస్తుతం అమెజాన్‌లో గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ దీపావళి స్పెషల్ సేల్ నడుస్తోంది, ఇది కొన్ని రోజులు మాత్రమే కొనసాగుతుంది. ఈ సేల్‌లో లావా బోల్డ్ ఎన్1 స్మార్ట్‌ఫోన్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఆఫర్ ప్రకారం, ఈ ఫోన్ ధర రూ. 6,999 మాత్రమే. అదనంగా, బ్యాంక్ డెబిట్ లేదా క్రెడిట్ కార్డ్ఆప్షన్ ద్వారా కొనుగోలు చేస్తే, రూ. 699 ఎక్స్‌ట్రా డిస్కౌంట్ పొందవచ్చు. దీని ద్వారా ఫైనల్ ధర కేవలం రూ. 6,300కి తగ్గిపోతుంది, ఇది తక్కువ బడ్జెట్‌లో అత్యధిక విలువను ఇస్తుంది. లావా బోల్డ్ ఎన్1 5జీ ఫోన్ ఫీచర్లు కూడా ఆకట్టుకుంటాయి. ఇందులో 4 వీడియో రికార్డింగ్ సపోర్ట్ ఉంది. ఫోన్‌లో డ్యూయల్ రియర్ కెమెరా సెటప్ ఉంది, ప్రధాన కెమెరా 13, సెల్ఫీ కోసం 5 ఫ్రంట్ కెమెరా అందుబాటులో ఉంటుంది. ఫీచర్స్ 5జీ చిప్ సెట్ ఉండటంవల్ల ఈ ఫోన్ నెట్‌వర్క్ వేగం, డౌన్లోడ్ స్పీడ్‌పరంగా అత్యాధుని కంగాఉంటుంది. ఇందులో 4జీబీ ఫిజికల్ ర్యామ్‌తో పాటు 4జీబీ వర్చువల్ ర్యామ్ కూడా ఉంది. దీనికి 64 జీబీ ఇంట్నర్నల్ స్టోరేజ్ కూడా ఉంది. ఈ లావా బడ్జెట్ 5జి స్మార్ట్ ఫోన్ బీదీ+రిజల్యూషన్ కలిగిన 6.75 ఇంచ్ స్క్రీన్ ఉంది. ఈ స్క్రీన్ 90బ్జీ రిఫ్రెష్ రేట్, మంచి బ్రైట్నెస్ కూడా ఉంది. ఈ ఫోన్ 5000 ్ధత్తి బిగ్ బ్యాటరీ, ఫాస్ట్ ఛార్జ్ సపోర్ట్ కూడా దీనికి ఉంది. ఈ ఫోన్ 54 రేటింగ్ తో డస్ట్ అండ్ వాటర్ స్ప్లాష్ రెసిస్టెన్స్ ఉండటం వల్ల బాగా పనిచేస్తుంది. ఈ లావా స్మార్ట్ ఫోన్ ఫేస్ అన్లాక్, సైడ్ ఫింగర్ ప్రింట్ సెన్సార్ కూడా కలిగి ఉంటుంది. ఈ ఫోన్ బ్లూ, గోల్డ్ రెండు కలర్‌లో ఈ మొబైల్ ఉంది.






## ట్రంప్ కు ఇజ్రాయెల్ ప్రత్యేక బహుమతి




**ఇజ్రాయెల్, అక్టోబర్13:** ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఇస్సాక్ హెర్జోగ్,అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అత్యున్నత గౌరవం ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఆనర్ ను అందిస్తామని ప్రకటించారు.ఈ పురస్కారం హమాస్ చెరలో రెండేళ్లుగా ఉన్న ఇజ్రాయెలీ పౌరులను విడుదల చేయడంలో ట్రంప్ చేసిన కీలక పాత్రకు గుర్తింపు గా ఇవ్వబడింది.హెర్జోగ్ చెప్పారు,"గాజా ఒప్పందం మరియు బందీల విడుదలలో ట్రంప్ చేసిన కృషిని ఇజ్రాయెల్ ప్రజలు తరతరాలుగాగుర్తుంచుకుంటారు.ఆయన పట్టుదల కారణంగా హమాస్ చెరలో ఉన్న పౌరులు స్వేచ్ఛ పొందారు.ఇవ్వబడిన గౌరవం ద్వారా మాత్రమే కాదు,మధ్యప్రాచ్యంలో శాంతియుత భవిష్యత్తును నెలకొల్పడానికి ట్రంప్ చేసిన ప్రయత్నాలుకూడా గుర్తింపుకు వచ్చాయని ఇజ్రాయెల్ అధ్యక్షుడు వెల్లడించారు.అందరికీ సమయానుగుణంగా, తగిన వేదికపై ఈ పురస్కారం అందజేయనున్నారు.

## చిరుత దాడి లో ఆరేళ్ల చిన్నారి మృతి



**పుణె, అక్టోబర్13:** పుణె జిల్లా పింపర్‌ఖేడ్ గ్రామంలో ఆదివారం ఉదయం జరిగిన ఘటన స్థానికులను కలచివేసింది.తన తాతకు నీరు తీసుకెళ్తున్న ఐదేళ్ల బాలికపై చెరకు తోటలో దాక్కున్న చిరుతపులి దాడి చేసింది.ఈ ఘటనలో బాలిక అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు చిరుతపులి కోసం గాలింపు చర్యలు ప్రారంభించారు.దారుణ సంఘటన వివరాలు పింపర్‌ఖేడ్‌కు చెందిన రైతు అరుణ్ దేవ్‌రామ్ బొంబే పొలంలో దున్నుతుండగా, అతని మనవరాలు శివన్య శైలేష్ బొంబే తాగునీరు తీసుకుని వెళ్తుండగా చెరకు తోటలో దాక్కున్న చిరుత దాడి చేసింది.తాత అరుణ్ దేవ్‌రామ్ ఆ దృశ్యాన్ని చూసి వెంటనే అరుస్తూ చిరుతను తరిమి తన మనవరాలిని రక్షించడానికి ప్రయత్నించాడు.వెంటనే బాలికను మంచార్ ఉపజిల్లా ఆసుపత్రికి తరలించినప్పటికీ, వైద్యులు ఆమె మరణించినట్లు ధృవీకరించారు. ప్రజల్లో భయం,అధికారుల స్పందన సంఘటన పై సమాచారం అందుకున్న మాజీమంత్రి దిలీప్‌రావ్‌వాల్సే పాటిల్,మాజీఎంపీ శివాజీరావ్ అధల్‌రావ్ పాటిల్ ఆసుపత్రికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.గత కొన్ని నెలలుగా పింపర్‌ఖేడ్ పరిసర ప్రాంతాల్లో చిరుత దాడులు పెరుగుతున్నాయి.ఇది ఏడో ఘటన కావడంతోప్రజలుభయభ్రాంతులకుగురవుతున్నారు.చిరుతను వెంటనే బోనులో బంధించాలని స్థానికులు అటవీ శాఖను డిమాండ్ చేస్తున్నారు.

## కర్నూల్‌లో ప్రధాని మోదీ రాకకు టీడీపీ ఏర్పాట్లు



**విజయవాడ, అక్టోబర్13:**ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనకు ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి.ప్రధాని రాకనుపురస్కరించుకుని కూటమి ప్రభుత్వం భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రకటించారు.ఈ సభను ఇప్పటివరకు ఎప్పుడూ చూడని రీతిలో నిర్వహించబోతున్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ,సీఎం చంద్రబాబు టూరిజం కారిడార్‌పై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు.అనంతపురం–కర్నూలు ఇండస్ట్రియల్ కారిడార్ వేగంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు.శ్రీశైలంలో ఫైవ్ స్టార్ హోటల్ నిర్మాణం కూడా జరగబోతోందని వెల్లడించారు.ప్రధాని మోదీ పర్యటనపై ప్రజల్లో భారీ అంచనాలు ఉన్నాయని అన్నారు.కర్నూలు పూర్వ రాజధానిగా ఉన్నందున, ప్రధాని మోదీకి ఆ ప్రాంతంపై ప్రత్యేక అవగాహన ఉందని మంత్రి తెలిపారు. కర్నూలుకు ప్రధాని కొత్త వరాలు ప్రకటిస్తారనే నమ్మకం వ్యక్తం చేశారు.తగ్గింపు వల్ల ప్రజలకు గణనీయమైన లాభం కలిగిందని, మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా సాగుతోందని అన్నారు.పల్లా శ్రీనివాసరావుమాట్లాడుతూ,కడపలోమహానాడు, అనంతపురంలో సూపర్ సిక్స్ సభలు ఘనవిజయం సాధించాయని గుర్తుచేశారు. ఇప్పుడు కర్నూలు సభ కూడా చారిత్రాత్మకంగా నిలుస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. కర్నూలును డ్రోన్ హబ్‌గా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా సమాన అభివృద్ధి లక్ష్యంగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని ఆయన వివరించారు.

# ఫిల్మ్ ఫేయిర్ 2025లో లాపతా లేడీస్ సత్తా



**బాలీవుడ్, అక్టోబర్13:**అహ్మదాబాద్‌లో అట్టహాసంగా ఫిల్మ్ ఫెయిర్ 70వ అవార్డ్స్70వ ఫిల్మ్ ఫెయిర్ అవార్డుల వేడుక అహ్మదాబాద్ వేదికగా ఘనంగా జరిగింది. ఈ వేడుకలో బాలీవుడ్ ప్రముఖులు హాజరై వేదికను కళకళలాడించారు. షారుక్ ఖాన్, కరణ్ జోహార్,మనీష్ పాల్ హోస్ట్‌లుగా వ్యవహరించగా,షారుక్,కృతి సనన్,కాజోల్ వంటి తారలు స్టేజ్‌పై డ్యాన్స్ ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు.13 అవార్డులతో లాపతా లేడీస్ రికార్డ్ సృష్టి ఈ ఫిల్మ్ ఫెయిర్ అవార్డుల వేడుకలో లాపతా లేడీస్ సినిమా ఏకంగా 13 కేటగిరీల్లో అవార్డులు గెలుచుకుంది.ఇది గల్లీ బాయ్ తర్వాత మరోసారి ఇలాంటి రికార్డు.13 అవార్డులతో లాపతా లేడీస్ రికార్డ్ సృష్టి ఈ వేడుకలో లాపతా లేడీస్ సినిమా ఏకంగా 13 కేటగిరీల్లో అవార్డులు గెలుచుకుంది.ఇది గల్లీ బాయ్ తర్వాత మరోసారి ఇలాంటి రికార్డు.ఉత్తమ చిత్రం:లాపతా లేడీస్,ఉత్తమ దర్శకుడు:లాపతా లేడీస్ టీమ్,ఉత్తమ సహాయ నటుడు:రవి కిషన్,ఉత్తమ సహాయ నటి: ఛాయా కదమ్,బెస్ట్ డెబ్యూ యాక్ట్రెస్: నితాన్షి గోయెల్ అదనంగా ఉత్తమ స్క్రీన్‌ప్లే,సంభాషణలు, సంగీత ఆల్బమ్ విభాగాల్లో కూడా ఈ చిత్రం అవార్డులు దక్కించుకుంది.ఇతర విభాగాల విజేతలు,ఉత్తమ నటి: అలియా భట్,ఉత్తమ నటుడు: అభిషేక్ బచ్చన్ "(ఐ వాంట్ టు టాక్), కార్తిక్ ఆర్యన్ చందు: ఛాంపియన్)బెస్ట్ డెబ్యూ డైరెక్టర్: కునాల్ ఖేము మడ్‌గావ్ ఎక్స్‌ప్రెస్),ఆదిత్య సుహాస్ జంభాలే ఆర్టికల్ 370),బెస్ట్ సింగర్ (మేల్):అరిజిత్ సింగ్ "(సజినీ– లాపతా లేడీస్)బెస్ట్ యాక్షన్: కిల్ ,లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్: జీనత్ అమన్,శ్యామ్ బెనెగల్, క్రిటిక్స్ అవార్డ్స్: ఉత్తమ నటుడు: రాజ్‌కుమార్ రావు (శ్రీకాంత్),ఉత్తమ నటి: ప్రతిభా రాంటా (లాపతా లేడీస్) ఉత్తమ చిత్రం:ఐ వాంట్ టు టాక్ (దర్శకుడు షూజిత్ సర్కార్).

# భారత్‌కు మరో ఓటమి షాక్




**విశాఖపట్నం, అక్టోబర్13:**విశాఖపట్నంలో జరిగిన మహిళల వన్డే వరల్డ్ కప్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా వరుసగా రెండో ఓటమిని చవిచూసింది.ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా మహిళల జట్టు 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది.భారత్ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని ఛేదించడంలో ఆస్ట్రేలియా కెప్టెన్ అలీసా హీలీ కీలకపాత్ర పోషించింది.అఅంతకుముందు, బ్యాటింగ్‌కు దిగిన తర్వాత భారత్ 330 పరుగులు చేసింది, స్మృతి మంధాన 66 బంతుల్లో 80 పరుగులు చేయగా, ప్రతీకా రావల్ 75 పరుగులు చేసింది. మంధాన తన ఇన్నింగ్స్‌లో అనేక రికార్డులను బద్దలు కొట్టింది.లీసా హీలీ అద్భుత ఇన్నింగ్స్ మొదట బ్యాటింగ్ చేసిన భారత జట్టు 331 పరుగులు చేసింది.అయితే, డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా 6 బంతులు మిగిలి ఉండగానే 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేధించింది.కెప్టెన్ అలీసా హీలీ 107 బంతుల్లో 142 పరుగులు (21 ఫోర్లు,3 సిక్స్‌లు) చేసి జట్టును విజయతీరాలకు చేర్చింది.ఆమెతో పాటు ఎలిస్ పెర్రి (47),ఆష్లె గార్డ్‌నర్ (45),లీచ్‌ఫీల్డ్ (40).కూడా కీలక ఇన్నింగ్స్ ఆడారు.భారత బౌలర్లు ఎంత శ్రమించినా ఆసీస్ జట్టును ఆపలేకపోయారు.

# క్రీడా రంగానికి ప్రభుత్వం పెద్దపీట

**విజయవాడ, అక్టోబర్13:**ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు క్రీడా రంగానికి, క్రీడాకారులకు అవసరమైన సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తుందని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)అన్నారు.గుంటూరులో జరిగిన 8వ మాస్టర్స్ స్విమ్మింగ్ చాంపియన్ షిప్ (ఇంటర్ డిస్ట్రిక్ట్ మాస్టర్స్ స్విమ్మింగ్ చాంపియన్ షిప్) 2025 పోటీల్లో ప్రతిభతో 64 పతకాలు సాధించిన జగ్గయ్యపేట స్విమ్మర్లను ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజగోపాల్ శ్రీదేవి దంపతులు సన్మానించారు. రాష్ట్ర, జాతీయ,అంతర్జాతీయ స్థాయి ఈతల పోటీల్లో పాల్గొంటూ పతకాలు సాధిస్తూ ఈప్రాంత ఖ్యాతిని విస్తరింపజేస్తున్నారంటూ స్విమ్మర్లను వారు అభినందించారు.ప్రభుత్వం పక్షాన క్రీడాకారులకు అవసరమైన అన్ని రకాల సదుపాయల కల్పనకు తనవంతుకృషి ఉంటుందని హామీఇచ్చారు.జగ్గయ్య పేటలో నిర్మించిన స్విమ్మింగ్పూల్ను శాప్ అనుమతులతో ప్రజలకు అతి త్వరలో అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ప్రకటించారు.కాగా విజేతలను కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్,మాజీవిప్ సామినేని ఉదయభాను,మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, గౌరవాధ్యక్షులు సిఐ మోటపోతుల కిషోర్ బాబు,స్విమ్మర్స్ కోకన్వీనర్,సీనియర్ పాత్రికేయులు యలదండి శ్రీనివాసరావు,డ్రీమర్స్



స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మందడపు శ్రీనివాసరావు, కలాలినరేష్,కోశాధికారిపి.రమాదేవి,కుర్రశ్రీనివాస్,గంధంరాంబాబు,తుమ్మడపు నారాయణ,కృష్ణాస్విమ్మర్స్ అధ్యక్షులు కె కరుణాకర్,పూర్వ అధ్యక్షులు రాటకొండ శ్రీనివాసరావు,చెరుకూరి రమేష్, గోగుశెట్టి వెంకటమహేష్,పిన్నెల్లి పాండురంగారావు,సీనియర్ స్విమ్మర్స్ ధూళిపాళ లక్ష్మయణరావు, కొల్లి మార్షల్ స్టాలిన్, ఎస్ కె బాజాని విజేతలను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మోదీని కలిసిన రామ్ చరణ్ దంపతులు



**టాలీవుడ్, అక్టోబర్11:**ప్రధానిని కలిసిన రామ్ చరణ్, ఉపాసన, అనిల్ కామినేని గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన భార్య ఉపాసన కొణిదెల మరియు మామగారు అనిల్ కామినేనితో కలిసి ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు.ఈ సందర్భంగా వారు ప్రపంచంలోనే తొలి ప్రొఫెషనల్ విలువిద్యలీగ్ ఆర్చరీ ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్)విజయంపై చర్చించారు.మోదీ ప్రశంసలు, రామ్ చరణ్ స్పందన ఈ సమావేశంపై ప్రధాని మోదీ ఎక్స్‌లో స్పందిస్తూ,విలువిద్యను ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి చేస్తున్న కృషి ప్రశంసనీయం. ఇది యువతకు ప్రేరణ కలిగిస్తుంది" అన్నారు.రామ్ చరణ్ కూడా స్పందిస్తూ,భారతీయ సంస్కృతిలో విలువిద్యకు ప్రత్యేక స్థానం ఉంది.ఏపీఎల్ ద్వారా మన క్రీడాకారుల ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శించాలన్నదే మా లక్ష్యం" అని తెలిపారు.ఏపీఎల్ లక్ష్యం మరియు ప్రాముఖ్యత ఏపీఎల్ చైర్మన్‌గా ఉన్న అనిల్ కామినేని నేతృత్వంలో ఈ లీగ్ ప్రారంభమైంది.దీని ఉద్దేశం యువ క్రీడాకారులకు వృత్తిపరమైన శిక్షణ,అంతర్జాతీయ అవకాశాలు అందించడం.విలువిద్య అనే పురాతన క్రీడను ఆధునిక వేదికపైకి తీసుకురావడం ద్వారా భారత ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేయడమే దీని ప్రధాన లక్ష్యం.

# సల్మాన్ ఖాన్‌తో దిల్ రాజు సినిమా?



**టాలీవుడ్, అక్టోబర్13:** బాలీవుడ్ మసాలాహీరో సల్మాన్‌ఖాన్ కెరీర్‌లోఇప్పుడు ఓ కొత్త మలుపు రానుంది. ఒకప్పుడు హిట్‌మెషీన్‌గా పేరొందిన ఈ స్టార్ గత కొన్నేళ్లుగా తన సినిమాలతో అంతగా ఆకట్టుకోలేకపోతున్నాడు.తాజాగా ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో తెరకెక్కిన సికిందర్ భారీ అంచనాలతో విడుదలైనా బాక్సాఫీస్ వద్ద బోల్తా పడింది. దీంతో సల్మాన్‌కు పెద్ద షాక్ తగిలింది.ఇకపోతే,ఈదెబ్బతో మళ్లీ తన సత్తాచాటాలని సల్మాన్ నిర్ణయించుకున్నాడు.బాలీవుడ్‌లో కాస్త వెనుకబడిన ఆయన ఇప్పుడు టాలీవుడ్ వైపు దృష్టి సారించాడు.ప్రస్తుతం దక్షిణాది సినిమా మార్కెట్ జాతీయ స్థాయిలో దూసుకుపోతున్నవేళ,తెలుగు ఇండస్ట్రీలోభారీ బడ్జెట్‌సినిమాలు దేశవ్యాప్తంగా రికార్డులు సృష్టిస్తున్నాయి.ఈ నేపథ్యంలో సల్మాన్ కూడా తెలుగు సినిమా బాటలో నడవాలని నిర్ణయించుకున్నాడు.తెలుగు సినీ పరిశ్రమలో అత్యంత విజయవంతమైన నిర్మాతలలో ఒకరైన దిల్ రాజుతో ఆయన చేతులు కలపబోతున్నట్టు సమాచారం. దిల్ రాజు బ్యానర్‌లో సల్మాన్ నటించబోయే ఈ కొత్త ప్రాజెక్ట్‌పై ఇప్పటికే చర్చలు పూర్తి దశకు చేరుకున్నాయని బాలీవుడ్ వర్గాలుచెబుతున్నాయి.ఈచిత్రానికి వంశీపైడిపల్లి దర్శకత్వం వహించనున్నారని సమాచారం.ఇప్పుడు సల్మాన్‌తో కలిసి పాన్ ఇండియా వంశీ పైడిపల్లి, మహేష్‌బాబు నటించిన మహర్షి,విజయ్ నటించిన వరసుడువంటిచిత్రాలతో తన సత్తా నిరూపించుకున్నాడు.ఇప్పుడు సల్మాన్‌తో కలిసి పాన్ ఇండియా స్థాయిలో భారీయాక్షన్ ఎంటర్‌టైనర్ రూపొందించేందుకుసిద్ధమవుతున్నాడని తెలుస్తోంది. 18 ఏళ్ల కెరీర్లో వంశీ పైడిపల్లి తీసింది కేవలం ఆరు సినిమాలు మాత్రమే.ఇందులో ఐదు చిత్రాలకు దిల్ రాజే నిర్మాత. సినిమాలు తక్కువే అయినా వంశీకి టాలీవుడ్‌లో మంచిక్రేజ్‌ఉంది.ఈనేపథ్యంలోనే సల్మాన్‌ఖాన్ తోతాను తీయబోయే చిత్రానికి వంశీపైడిపల్లిని డైరెక్టర్‌గాసెలక్ట్‌చేసుకున్నారట దిల్ రాజు.ఈఏడాది మిశ్రమ ఫలితాలనువంశీ చెప్పిన కథకి ఇంప్రెస్ అయిన సల్మాన్ మూవీ చేద్దామని గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.నిర్మాతగా దిల్ రాజు ఈ ఏడాది మిశ్రమ ఫలితాలను అందుకున్నారు. సంక్రాంతి సీజన్‌లో ఎన్నో అంచనాలతో రిలీజైన గేమ్ ఛేంజర్ చిత్రం డిజాస్టర్ కావడం.తో దిల్ రాజు బాగా నష్టపోయారు.అయితే వెంటనే"సంక్రాంతికి వస్తున్నాం చిత్రం ఆయనకు ఊపిరి ఇచ్చింది.సంక్రాంతికి వస్తున్నాం'కి వచ్చిన లాభాలతో పోలిస్తే గేమ్ ఛేంజర్‌కి వచ్చిన నష్టాలు ఇంకా ఎక్కువేనని తెలుస్తోంది

# నా ఆదాయం ఆగిపోయింది.. మళ్ళీ సినిమాల్లో నటిస్తా: మంత్రి సురేశ్

కేంద్ర పర్యాటక,పెట్రోలియం శాఖ సహాయ మంత్రి,ప్రముఖ మలయాళ నటుడు సురేశ్ గోపి తాజాగా చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో,సినీ పరిశ్రమలో తీవ్ర చర్చకు దారి తీశాయి.రాజకీయాల్లోకి ప్రవేశించి కేంద్ర మంత్రిగా సేవలందిస్తున్న ఈ సీనియర్ నటుడు తన పదవిపై నేరుగా మాట్లాడడం ఆశ్చర్యం కలిగించింది.నాకు రాజకీయాల కన్నా నటనంటే చాలా ఇష్టం.నేను మళ్లీ సినిమాల్లో నటించాలనుకుంటున్నాను.మంత్రిగా ఉన్న తర్వాత నా ఆదాయం పూర్తిగా ఆగిపోయింది.నా జీవనోపాధి కోసం,కుటుంబ అవసరాల కోసం మళ్లీ సినిమాల్లోకి రావాల్సిన అవసరం ఉంది"అని సురేశ్ గోపి స్పష్టంగా చెప్పారు.సోమవారం కన్నూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో సురేశ్ గోపి మాట్లాడుతూ..నేను మళ్లీ సినిమాల్లో నటించాలనుకుంటున్నాను. నాకు డబ్బు సంపాదించుకోవాల్సిన అవసరం ఉంది.ఇప్పుడు నా ఆదాయం పూర్తిగా ఆగిపోయింది"అని తెలిపారు.సినిమాల్లోనే కొనసాగాలని అనుకుంటున్నట్లు మీడియాకు చెఎన్నికలకు ముందు రోజుకూడా తానుమంత్రి పదవి కోరుకోవడంలేదని,సినిమాల్లోనేకొనసాగాలని అనుకుంటున్నట్లు మీడియాకు చెప్పానని గుర్తుచేశారు.తాను మంత్రిని కావాలని ఎప్పుడూ ప్రార్థించలేదని సురేశ్ గోపి పేర్కొన్నారు.పార్టీలో తానే చిన్నవాడినని, తన స్థానంలో రాజ్యసభ ఎంపీ సి.సదానందన్ మాస్టర్‌కు మంత్రి పదవి ఇవ్వాలని సూచించారు.ప్రజలు ఎన్నుకున్న మొదటి ఎంపీని కాబట్టి,పార్టీ నన్ను మంత్రిని చేయాలని భావించింది"అని ఆయన వివరించారు.ఈ సందర్భంగా,కొందరు తన మాటలను ఉద్దేశపూర్వకంగా వక్రీకరిస్తున్నారని సురేశ్ గోపి ఆవేదన వ్యక్తం చేశారు.తన నియోజకవర్గమైన త్రిశూర్ ప్రజలను ఉద్దేశించి తాను ప్రజ అనే పదాన్ని వాడటాన్ని కొందరు విమర్శించారని ఆయన గుర్తుచేశారు.ఒకప్పుడు పారిశుద్ధ్య కార్మికులను వేరే పేరుతోపిలిచేవారు,ఇప్పుడు వారినిశానిటేషన్ ఇంజనీర్లు అంటున్నారు.అలాగే నేను ప్రజ,ప్రజాతంత్రం వంటి పదాలు వాడితే తప్పేంటి?"అని ఆయన ప్రశ్నించారు.ప్రత్యర్థులు తన మాటలను తప్పుగా ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.




# విండీస్ ఓపెనర్ జాన్ క్యాంప్‌బెల్ తొలి సెంచరీ

**న్యూఢిల్లీ, అక్టోబర్13:** వెస్టిండీస్ ఓపెనర్ జాన్ క్యాంప్‌బెల్ తనటెస్టు కెరీర్‌లో ఒక మైలురాయిని నమోదు చేశాడు. భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో ఈయన తన తొలి టెస్టు శతకాన్ని సిక్సర్‌తో పూర్తి చేసి అరుదైన ఘనత సాధించాడు.ఇది కేవలం ఆయనకే కాకుండా వెస్టిండీస్ క్రికెట్‌కు కూడా గర్వకారణంగా నిలిచింది.సోమవారం నాలుగో రోజు ఉదయం ఆట ప్రారంభమైన కొద్ది సేపటికే రవీంద్ర జడేజా బౌలింగ్‌లో భారీ స్లాగ్ స్వీప్ ఆడిన క్యాంప్‌బెల్ ఆసిక్సర్‌తో ఆయన తన మొదటి శతకాన్ని పూర్తి చేసుకున్నాడు.ఓవర్‌నైట్ స్కోరు 87 పరుగులతో బ్యాటింగ్ కొనసాగించిన 32 ఏళ్ల క్యాంప్‌బెల్, తన 48వ టెస్టు ఇన్నింగ్స్‌లో ఈ మైలురాయిని చేరుకోవడం విశేషం.ఈ సెంచరీతో భారత్‌లో 2002 తర్వాత శతకం నమోదు చేసిన తొలి వెస్టిండీస్ ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు.అలాగే 2006 తర్వాత భారత్‌పై సెంచరీ చేసిన విండీస్ క్రికెటర్‌గా నిలిచాడు. రెండేళ్లకు పైగా కాలంలో ఒక వెస్టిండీస్ ఓపెనర్ సెంచరీ చేయడం కూడా ఇదేతొలిసారి.అయితే,శతకం తర్వాత క్యాంప్‌బెల్ ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు.మూడో వికెట్ భాగస్వామ్యానికి మొత్తం 199 బంతుల్లో 115 పరుగులు చేసిన అతను,రవీంద్ర జడేజా బౌలింగ్‌లోనే రివర్స్‌స్వీప్ ఆడబోయి ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. దీంతో 177 పరుగుల భారీ మూడోవికెట్‌భాగస్వామ్యానికితెరపడింది.క్యాంప్‌బెల్ ఔటయ్యే సమయానికి మరో ఎండ్‌లో షై హోప్ 75 పరుగులతో క్రీజులో ఉన్నాడు.ఫాలో ఆన్ ఆడుతున్నప్పటికీ, వెస్టిండీస్ బ్యాటర్లు భారతబౌలింగ్‌ను దీటుగాఎదుర్కొంటూ పట్టుదల ప్రదర్శిస్తున్నారు.అహ్మదాబాద్‌లో జరిగిన తొలిటెస్టులో ఓటమి పాలైన విండీస్,ఈమ్యాచ్‌లో గట్టి పోటీ ఇచ్చిసిరీస్‌ను సమంచేయాలని భావిస్తోంది.




# ఆర్థిక శాస్త్రంలో ముగ్గురిని వరించిన నోబెల్ పురస్కారం



ప్రతిష్టాత్మకమైన నోబెల్ బహుమతుల వార్షిక ప్రకటనలు ఈసారి కూడా ప్రపంచవ్యాప్తంగా విశేష ఆసక్తిని రేకెత్తించాయి.గత వారం ప్రారంభమైన నోబెల్ పురస్కారాల ప్రకటనల సిరీస్ నేటితో ముగిసింది.చివరి విభాగమైన ఆర్థిక శాస్త్రం విభాగంలో విజేతల పేర్లను రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అధికారికంగా ప్రకటించింది. భారత కాలమానం ప్రకారం.. సోమవారం మధ్యాహ్నం 3:15గంటలకు ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుతులు పొందిన ముగ్గురి వివరాలను నోబెల్ ఫౌండేషన్ సభ్యులు వెల్లడించారు. ఖీఆవిష్కరణల ఆధారిత ఆర్థిక వృద్ధిఖిని వెల్లడించినందుకుగాను జోయెల్ మోకిర్, ఫిలిప్ అఘియన్, పీటర్ హొవిట్ నోబెల్ పురస్కారాన్ని అందుకోనున్నారు.ఈ ఏడాది జోయెల్ మోకిర్,ఫిలిప్ అగియోన్, పీటర్ హోవిట్ అనే ముగ్గురు ఆర్థిక శాస్త్రవేత్తలు సంయుక్తంగా నోబెల్ బహుమతికి ఎంపికయ్యారు.ఇక వీరందరికీ డిసెంబర్ 10వ తేదీన నోబెల్ బహుమతుల ప్రదానం జరగనుంది.జోయెల్ మోకిర్, ఫిలిప్ అగియోన్, పీటర్ హోవిట్‌లు.అర్థశాస్త్రంలో చేసిన విశేష కృషిని గుర్తించి.ఈ పురస్కారాన్ని అందించనున్నట్లు నోబెల్ కమిటీ తెలిపింది.ప్రజల ప్రజాస్వామ్య హక్కుల కోసంఆవిష్కరణఆధారిత ఆర్థిక వృద్ధిని వివరించినందుకు.సాంకేతిక పురోగతి ద్వారా స్థిరమైన వృద్ధికి ముందస్తు అవసరాలను గుర్తించినందుకు,.సృజనాత్మక విధ్వంసం ద్వారా స్థిరమైన వృద్ధి సిద్ధాంతం కోసం ఈ ముగ్గురు చేసిన సేవలను గుర్తిస్తూ..వీరికి నోబెల్ బహుమతి సంయుక్తంగా ప్రదానం చేయాలని రాయల్ స్వీడిష్ అకాడమీ నిర్ణయించింది.మరోవైపు.గత శుక్రవారం ప్రకటించిన నోబెల్ శాంతి బహుమతి.వెనిజులా ఎంపీ మరియా కొరినా మచాడోకు దక్కింది.ప్రజల ప్రజాస్వామ్య హక్కుల కోసం మరియా కొరినా మచాడో చేసిన కృషికి ఈ నోబెల్ బహుమతి ఆమెకు వరించింది. ఇక నోబెల్ శాంతి బహుమతి కోసం గంపెడుఆశలు పెట్టుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు చుక్కెదురైంది.10 లక్షల డాలర్లు అంటే మన భారత కరెన్సీలో సుమారు రూ.8.8 కోట్ల నగదు అందించనున్నారు.

# "ఓటు చోరీ సిట్ విచారణకు సుప్రీం నో

**న్యూఢిల్లీ, అక్టోబర్13:** రాహుల్ గాంధీ ఆరోపణలపై సుప్రీంకోర్టు స్పష్టత కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన ఓటు చోరీ" ఆరోపణలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ జరపాలన్న అభ్యర్థనను సుప్రీంకోర్టు సోమవారం తిరస్కరించింది.ఇది రాజకీయఅంశమని,ఇలాంటి విషయాలను కోర్టుపరిధిలోకి తేవడం సముచితం కాదని జస్టిస్ సూర్యకాంత్,జస్టిస్ జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం పేర్కొంది.ఈ నేపథ్యంలో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) కోర్టు కొట్టివేసింది.ఇటీవల రాహుల్ గాంధీ ఓటర్ అధికార్ యాత్ర"లో మాట్లాడుతూ బీజేపీ,కేంద్ర ఎన్నికల సంఘంపై తీవ్ర విమర్శలు చేశారు."ఓటు చోర్ – గద్దీ ఛోడ్" నినాదంతో,ఎన్‌డీఏ ప్రభుత్వం ప్రజల ఓట్లను దొంగిలించి అధికారంలోకి వచ్చిందని ఆయన ఆరోపించారు.మహారాష్ట్రతో పాటు పలు రాష్ట్రాల్లో బీజేపీ, ఈసీ కలిసి ఓటర్ల హక్కులను దోచుకున్నారని అన్నారు. బీహార్ ఎన్నికల్లో కూడా ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కాపాడతామని రాహుల్ తెలిపారు.ఈ వ్యాఖ్యలపై ఓ వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి, సిట్ విచారణ జరపాలని కోరాడు. అయితే ధర్మాసనం,ఇలాంటి రాజకీయ స్వరూపం ఉన్న అంశాల కోసం కోర్టులను వేదికగా ఉపయోగించవద్దు.మీ అభ్యంతరాలను ఎన్నికల సంఘం వంటి సంస్థల వద్ద ఉంచండి"అని సూచించింది.కాగా,రాహుల్ చేసినఆరోపణలను బీజేపీనేతలు,ఈసీఅధికారులు అప్పుడే ఖండించిన విషయం తెలిసిందే.

